
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జగిత్యాల జిల్లా వార్తలు

5★★

సోమవారం 8 జులై 2024

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు 8లో..

వరదకాలువకు మరమ్మతులు కరువు! 7లో..

కల్తీమయం



రెస్టారెంట్లలో తనిఖీలు చేస్తున్న ఫుడ్ ఇన్స్పెక్టర్, ఇతరులు

- పట్టణ రెస్టారెంట్లు, బేకరీలలో డొల్లతనం
- ఆహార పదార్థాల్లో విచ్చలవిడిగా నాసిరకం
- మసాలా దినుసుల్లో సైతం అదే తీరు

జగిత్యాల, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే విధంగా పలు ప్రాంతాల్లో ఆహార కల్తీ యథేచ్ఛగా సాగుతోంది. జిల్లాలోని పలు హోటళ్లతో పాటు బేకరీలు, రెస్టారెంట్లు, బార్లు, ఐస్ పార్లర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఫుడ్ కోర్టులు, మెస్‌లు, వసతి గృహాలు ఇలా అన్నింటా ఇదే దు స్థితి నెలకొంటుంది. ముడి సరుకుల నుంచి తినుబండారాల దాకా, ఫుట్‌పాత్ బండ్ల నుంచి తళుకులతో ఏర్పాటు చేసిన హోటళ్లు, రెస్టారెంట్ల దాకా ఆహార పదార్థాల్లో విచ్చలవిడిగా కల్తీ జరుగుతోంది. దాదాపుగా నెల రోజులుగా అధికారుల తనిఖీల్లో కల్తీ, శుభ్రత, నాణ్యతలేని బట్టబయలు అవుతున్నాయి. భారీ పెనాలిటీలు, తగిన శిక్షలు పకడ్బందీగా అమలు కాక పోవడం ఇందుకు ఓ కారణంగా తెలుస్తోంది.

• నిబంధనలు పట్టించుకోని వ్యాపారులు...

ఆహారానికి సంబంధించిన అన్ని వ్యాపారాలకు ఆహార పరిరక్షణ, నాణ్యత ప్రమాణాల సంస్థ లైసెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ శాఖ సూచించే నియమ నిబంధ నలను వ్యాపారులు తప్పకుండా పాటించాలి. అలా పాటించని వ్యాపా రులపై కేసులు పెట్టాలి. ఆహారాన్ని శ్యాంపిల్‌గా తీ సి ల్యాబ్‌కు పంపించి, అందులో ఆహారం కల్తీ అయి నట్లు తేలితే నిబం ధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. అప్పుడప్పుడు మినహా కల్తీ వ్యాపా రులపై పకడ్బందీ చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి.

• హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులదే ఇష్టారాజ్యం...

జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు, బిర్యానీ సెంట ర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఫుడ్ కోర్టులు, టిఫిన్ సెంటర్ల నిర్వాహకులదే ఇష్టారాజ్యంగా మారింది. వివిధ వ్యాపారాలు ఏర్పాటు చేయాలంటే ఫుడ్ సేఫ్టీ ఆథారిటీ ఆఫ్ ఇండియా లైసెన్స్ తప్పని సరిగా తీసుకోవాలి. లైసెన్స్ లేకపోతే తనిఖీల్లో దొరికినప్పుడు సెక్షన్ 63 ప్రకారం ఫుడ్ సేఫ్టీ కమిషన్ ద్వారా క్రిమినల్ కేసులు ఫైల్ చేస్తారు. నేరం రుజువైతే 6 నెలల జైలు శిక్షతో పాటు రూ. 5 లక్షల జరిమానా విధించే అవకాశాలున్నాయి. ఆహార పదార్థాల్లో ప్రకృతి సిద్ధమైన రంగులే వాడాలి. ఆహార పదార్థాల్లో టేస్టింగ్ సాల్ట్ వాడకూడదు. రోజువారీ వాడే ఉప్పునే వాడాలి. కానీ ఈ నిబంధనలను బిర్యానీ సెంటర్ల వారు పాటించడం లేదనే విమర్శలున్నాయి.

• ప్రజల ఆరోగ్యంతో చెలగాటం...

నిబంధనల ప్రకారం అన్ని రకాల హోటళ్లలో లోపలి భాగం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి. డ్రైనేజి వసతి బాగుండాలి. వంట వండే వ్యక్తి వడ్డించే వ్యక్తులకు సంబంధిత హోటల్ యజమాని డాక్టర్ సర్టిఫికెట్ తప్ప నిసరిగా తీసుకోవాలి. ఇవి చాలా చోట్ల అమలు కావడం లేదు. పెద్ద హో టళ్లు, కొన్ని రెస్టారెంట్లు మినహా మిగితా వాటిల్లో పరిశుభ్రత పాటించడం లేదు. భోజనం, టిఫిన్ల తయారీకి నాసిరకం సరకులు, కూరగాయలు వా డుతున్నారు. మిగిలిన ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచి మరుసటి రోజు విక్రయిస్తున్నారు. మాంసం సైతం ఇదే విధంగా ఫ్రిజ్‌లో ఉంచి వండుతు న్నారన్న ఆరోపణలున్నాయి. ఈ విషయం మున్సిపల్ అధికారులు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు పలుమార్లు నిర్వహించిన దాడుల్లో బహిర్గతమైంది. అధిక శాతం రోడ్డుసైడ్ వ్యాపారాలు మురుగు కాలువలు, చెత్త కుప్పల పక్కన నిర్వహిస్తున్నా అడిగే నాథుడు కరువయ్యారు.

• జిల్లాలో రెండు వేలకు పైగా హోటళ్లు, దుకాణాలు ...

జిల్లాలో చిన్నా పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లు, డాబాలు, చాట్‌లు, నూడుల్స్ షాపులు అన్ని కలుపుకుని రెండు వేలకు పైగా ఉన్నాయి. ఒక్క జగిత్యాల పట్టణంలోని చిన్నా పెద్ద కలుపుకొని సుమారు 150 దాకా ఉన్నాయి. వీటి ద్వారా ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతోంది. ఈ వ్యాపార సంస్థల ద్వారా అధికారులు ఏడాదికి పది శ్యాంపిల్స్ సేకరించాలి. అయితే నెలలో కేవలం 30 నుంచి 40 శాంపిల్స్ తీసి చేతులు దులుపుకుం టున్నారు. ఒకవేళ తీసినప్పటికీ ల్యాబ్‌కు వెళ్లేలోగా ఆహారం కుళ్లి పోతోంది. ఫలి తంగా ల్యాబోరేటరి పరీక్షల్లో కల్తీ గురించి సరైన నివేదికలు రావడం లేద న్న విమర్శలు ఉన్నాయి. జిల్లాలో ప్రస్తుతం నడుస్తున్న చిన్న మధ్యతరగతి హోటళ్లలో 20 శాతానికి మించి అనుమతులు లేవన్నది బహిరంగ రహస్యంగా మారింది. ప్రతీ నెల ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్ అను వాహనం ద్వా రా తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో సుమారు 35 జరిమానా విధించే కేసులు, సుమారు 9 కేసులు కోర్టులో ఉన్నట్లు సంబంధిత వర్గా లు అంటు న్నాయి. సుమారు రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు జరిమానా విధించే అవకాశాలున్నట్లు అధికార వర్గాలు అంటున్నాయి.



రెస్టారెంట్‌లో తనిఖీలు చేస్తున్న ఫుడ్ ఇన్స్‌పెక్టర్

• ఆహారంలో కల్తీ...ఇబ్బందులు

పాలల్లో చిక్కదనం కోసం నాసి రకం పాల పౌడర్లు, యూరియా, పిండి, నూనె, నీళ్లు కలిపి విక్రయిస్తు న్నారన్న విమర్శలు న్నాయి. ఆరోగ్య కర మైన జంతువు మాంసాన్ని 24 గంటలలోపే వినియోగించాలి. చాలా హో టళ్లలో ఎక్కువకాలం నిల్వ ఉంచిన మాంసాన్ని విక్రయిస్తున్నారు. చికెన్, మటన్ బిర్యానీలు, తందూరి చికెన్‌లలో కస్టమర్లను ఆకట్టుకునేందుకు ఎక్కువగా హానికర రంగులు వాడుతున్నారు. నిషేదానికి గురైన క్యాట్‌ఫిష్ లను సైతం పలు ప్రాంతాల్లో విక్రయిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. మి రప పొడిలో ఎరుపు రంగు రావడానికి సూడాన్ రంగు, పసుపులో మెటా నిల్ అను పదార్థాన్ని కలుపుతుంటారు. వీటిని వంటలో వినియోగిస్తే క్యా న్సర్ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం పొంచి ఉంది.

నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

- అనూష, ఫుడ్ ఇన్స్‌పెక్టర్, జగిత్యాల

హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, బిర్యానీ సెంటర్ల నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. ఇష్టారీతిగా వ్యహరించే వ్యాపారు లపై చర్యలు తీసుకుంటాము. ఎప్పటికప్పుడు దుకాణాలు, హోటళ్లు, రెస్టా రెంట్లు, వసతి గృహాలలో తనిఖీలు నిర్వహిస్తున్నాము. అనుమానం ఉన్న ఆహార పదార్థాల శాంపిల్స్ ల్యాబ్‌కు పంపుతున్నాము. కల్తీవని తేలితే చ ట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాము.

జడ్పీ మాజీ చైర్‌పర్సన్‌కు ఘన సన్మానం



జడ్పీ మాజీ చైర్‌పర్సన్ వసంతను సన్మానిస్తున్న నాయకులు

జగిత్యాల, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఇటీవల పదవీ కాలం పూర్తి చేసుకున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్‌ను ఆదివారం పలువురు మున్నూరు కాపు సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని జడ్పీ క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువ, జ్ఞాపికలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో సంఘ నాయకులు వెంకటేశ్వర్ రావు, హరి అశోక్ కుమార్, లక్ష్మణ్, రమేశ్, రాజశేఖర్, రమణ, వెంకటన్న, శ్రీరాములు, సత్తన్న, విజయ్, వెంకన్న, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

నరసింహుడి సన్నిధిలో జనగామ జడ్జి పూజలు



జడ్జి రవీందర్‌శర్మకు స్వామి ప్రసాదాలు అందిస్తున్న ఆలయ ఉద్యోగి

ధర్మపురి, జూలై 7: ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని జనగామ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి రవీందర్‌శర్మ కుటుంబ సభ్యులు ఆదివారం సందర్శించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం వేదపండితులు, అర్చకులు, సిబ్బంది వారికి స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ మంత్రోచ్చరణల మధ్య ముఖ్య అర్చకులు నంబి నరసింహమూర్తి వారిని ఘనంగా ఆశీర్వదించారు. ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ వారికి స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు బహూకరించి ఘనంగా సత్కరించారు. వారి వెంట ఆలయ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు అశ్విన్‌కుమార్, అభిషేక్ పౌరోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, అర్చకులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్న సేవలో..

మల్యాల: జనగామ జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి రవీంధర్ శర్మ ఆదివారం కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా వచ్చిన జడ్జి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అధికారులు శేషవస్త్రాలతో సత్కరించారు. వారి వెంట ఆలయ అధికారులతో పాటు ఏఎస్సై చిలుక శ్రీనివాస్ ఉన్నారు.

ఎమ్మెల్సీ చొరవతో.. తండ్రి అంత్యక్రియలకు ఎన్ఆర్ఐ

కోరుట్ల రూరల్, జూలై 7 : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చొరవతో తండ్రి అం త్యక్రియలకు ఎన్ఆర్ఐ దంపతులు స్వగ్రామానికి చేరుకున్నారు. కోరుట్ల మండలం నాగులపేట గ్రామానికి చెందిన కేతిరెడ్డి మోహన్ రెడ్డి మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతని కూతురు శృతి అల్లుడు అఖిలెంధర్ రెడ్డిల అమెరికాలో ఉంటున్నారు. మోహన్‌రెడ్డి అంత్యక్రియలు నిర్వహించడానికి ఇండియాకు రావలసిన శృతి-అఖిలేందర్ రెడ్డిలకు విసాతో పాటు ఫ్లైట్ టికెట్ దొరికింది. కానీ వారి కుమార్తె యశ్వీకి అనుమతి లభించలేదు. గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇండియన్ ఎంబసీతో మాట్లాడి మెయిల్ ద్వారా లేఖను సమర్పించాడు. స్పదించిన ఇండియన్ ఎంబసీలో శృతి - అఖిలెంధర్ దంపతులతో పాటు కూతురు యశ్వీకి అనుమతి లభించింది. దీంతో వారు ఆదివారం రాత్రి నాగుల పేట గ్రామానికి చేరుకున్నారు. సోమవారం మోహన్ రెడ్డి అంత్యక్రియల వారు నిర్వహించనున్నట్లు మోహన్ రెడ్డి బంధువులు తెలిపారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి గ్రామస్థులతో పాటు మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీ అర్వింద్‌కు ఎమ్మెల్యే పరామర్శ



ఎంపీ అర్వింద్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల, జూలై 7 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ పరామర్శించారు. అర్వింద్ తండ్రి ధర్మపురి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయనను తన నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, పలువురు నాయకులు ఓదార్చారు. డీఎస్ మృతి పట్ల సంతాపం తెలిపారు.

నియామకం



నియామకపత్రం అందిస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల, జూలై 7 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా బోగోజి ముఖేష్ ఖన్నాను నియమిస్తూ జారీ చేసిన పత్రాన్ని ఆదివారం ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పంపిణీ చేశారు. పట్టణంలోని ఇందిరా భవన్‌లో ముఖేష్ ఖన్నాకు నియామక పత్రం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

స్పౌస్ అక్రమ బదిలీలపై చర్యలు తీసుకోవాలి

- తపస్ జిల్లా శాఖ డిమాండ్
- డీఈవోకు వినతి

జగిత్యాల అర్బన్, జూలై 7: ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో వివిధ క్యాడర్‌లలో ప్రత్యేక కేటగిరి కింద పలువురు ఉపాధ్యాయులు తప్పుడు విధానాలతో బదిలీలు పొందిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తపస్ జిల్లా శాఖ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ జగన్మోహన్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ సూచించిన నియమ నిబంధనల ప్రకారం స్పోస్ కేటగిరి కింద బదిలీ ఉత్తర్వులు పొందాలంటే భార్యకాని భర్తకానీ పనిచేసే చోటు నుంచి మొదటిపెట్టి పాఠశాలలకు ఆప్షన్స్ ఇవ్వాలని ఉత్తర్వులు ఉన్నాయన్నారు. అయినా కొందరు ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో బదిలీలు ఎవరూ పట్టించుకోరనే ఉద్దేశ్యంతో ఇష్టారీతిన ఆప్షన్స్‌లు పెట్టుకొని నిబంధనలకు విరుద్ధంగా పట్టణ ప్రాంతాల్లో బదిలీలు పొందారని వివరించారు. బుగ్గారం మండలంలో పనిచేసే ఓ ఎస్జీటీ ఉపాధ్యాయిని తన భర్త అదే మండలంలో పనిచేస్తున్నప్పటికీ అక్కడ ఖాళీలు ఉన్న వాటిని ఆప్షన్ కింద పెట్టుకోకుండా జిల్లా కేంద్రానికి సమీపంలో పాఠశాలలను ఎంపిక చేసుకొని అక్రమ బదిలీ ఉత్తర్వులు పొందారనే సమాచారం మేరకు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బోనగిరి దేవ య్య, బోయినిపెల్లి ప్రసాద్‌రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేం ధర్‌రావు, రాష్ట్ర ఉపాధ్య క్షుడు రాజశేఖర్ తదితరులున్నారు.



డీఈఓ కు వినతిపత్రం అందిస్తున్న తపస్ నాయకులు

భారతీయ సంస్కృతిలో గురువుకు ఉన్నత స్థానం

రాయికల్, జూలై 7: భారతీయ సంస్కృతిలో గురువుకు విశిష్ట స్థానం ఉందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా కార్యవాహ్ సాయి మధుకర్, నూతికట్ల సత్యం, దొంగ జితేందర్ రెడ్డి అన్నారు. రాయికల్, రామాజీ పేట గ్రామాల్లో గురుపూజా ఉత్సవాలు నిర్వహించారు. సనాతన హిందూ విశ్వ గురు భారత్ ధ్యేయంగా సంఘం పని చేస్తుందని, హిందూ గురు పరంపర విశ్వానికి ఆదర్శమని అన్నారు. ఖండ కార్య వాహ్ వేల్పుల స్వామి యాదవ్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ జూపల్లి తిరుపతిరావు, డాక్టర్ తురగ రాజరెడ్డి, కుర్మ మల్లారెడ్డి, తోపారపు రవీందర్, విజ్‌డమ్ స్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు, రాంగోపాల్, అశోక్, గంగాధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మల్యాల: మల్యాలలో ఆదివారం గురుపూజోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహిం చారు. ప్రధాన వక్త, జిల్లా కార్యవాహ గోల్కొం డ నాగరాజు మాట్లాడుతూ జాతీయ జీవనా నికి, హిందూ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన పరమ పవిత్ర భగవాధ్వజాన్ని రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ శ్రేష్ఠ గురువుగా స్వీకరించిందన్నారు. చేసేందుకే గురు పూజోత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్య అతిథిగా పన్నాటి సంతోష్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇప్పించాలని వినతి



జీవన్ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న మోడల్ స్కూల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు

జగిత్యాల, జూలై 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో గల మోడల్ స్కూల్స్‌లో అవుట్ సోర్సింగ్ పద్ధతిపై పనిచేస్తున్న ఉద్యోగులకు రావాల్సిన మూడు నెలల వేతన బకాయిలను ఇప్పించాలని కోరుతూ ఆదివారం జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని సంబంధిత ఉద్యోగ సంఘ నాయకులు కలిసి వినతిపత్రం అందించారు. మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అదేవిధంగా అవుట్ సోర్సింగ్ పద్ధతిపై పనిచేస్తున్న తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి భూమి విరాళం

బుగ్గారం జూలై 7: బుగ్గారం మండల పద్మశాలి సంఘం భవన నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన బుదారపు పరమేశ్వర్ తన స్వంత భూమిలో మూడు గుంటల భూమిని ఆదివారం సంఘ సభ్యులకు విరాళంగా అందజేశారు. సంఘ సభ్యులు విరాళంగా ఇచ్చిన భూమి యాజమానులను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బండారి మహేష్, ఉపాధ్యక్షులు జక్కుల సుధాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల సుభాష్, సంఘ సభ్యులు గాలిపల్లి మహేష్, లక్ష్మీనారాయణ, శ్రీధర్, విజయ్ పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాలు మంజూరు

జగిత్యాలరూరల్, జూలై 7 : జగిత్యాల అర్బన్ మండలంలోని మోతె, హస్నాబాద్, రూరల్ మండలంలోని ధర్మారం గ్రామాలకు మీసేవ కేంద్రాలను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. వీటిని మహిళాసంఘాలకు కేటాయించనున్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు ఘనత కాంగ్రెస్‌దే

- కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ్ రావు
- జగిత్యాలలో ఘనంగా వైశ్య విద్యా కుసుమాలకు పురస్కారాలు

జగిత్యాల, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కాంగ్రెస్ సర్కారు పెద్దపీట వేస్తోందని కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో జిల్లా ఆర్యవైశ్య విద్యా కుసుమాలకు ప్రతిభా పురస్కార్ - 2024 ప్రధానోత్సవ కార్యక్రమాన్ని శ్రీవాసవి ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ పబ్బ శ్రీనివాస్, ప్రాజెక్టు కమిటీ కన్వీనర్ మైలారపు రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి, ఇంటర్‌లలో 2024 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ మార్కులు సాధించిన జిల్లా ఆర్యవైశ్య సుమారు 150 మంది విద్యా కుసుమాలకు ప్రతిభా పురస్కార్‌లను నర్సింగ్‌రావు చేతుల మీదుగా అందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు శాలువలతో సన్మానం, ప్రశంసపత్రం, జ్ఞాపిక, మెడల్‌ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుతో మునుముందు అన్ని రంగాల్లో ఆర్యవైశ్యులు రాణించే అవకాశాలున్నాయన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు అందజేయడంతో పాటు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న వాసవి ట్రస్ట్ సేవలు అభిందనీయమన్నారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి అవసరమైన సహకారాలను అందిస్తానన్నారు. వేములవాడ, కొండగట్టు ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రాల అభివృద్ధికి సహకరిస్తానన్నారు. కార్యక్రమానికి హాజరైన అతిథులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు నిర్వాహకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పబ్బ శ్రీనివాస్, మైలారపు రాంబాబులతో పాటు ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి, వేములవాడ ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రాల అధ్యక్షులు బుస్సా శ్రీనివాస్, తాటికొండ పవన్, జిల్లా రా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు నూనె శ్రీనివాస్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విప్పరి అనిత, ప్రముఖ కవయిత్రి అనిత, నాయకులు మోటూరి శ్రీనివాస్, దువ్వ రాజు, కట్కం రాజేశ్, పోచమల్ల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్ జిల్లా నలుమూలల నుంచి ఆర్యవైశ్య విద్యార్థులు, సంఘ నాయకులు, పలువురు అధికారులు, అనధికారులు హాజరయ్యారు.



జువ్వాడి నర్సింగ్ రావును సన్మానిస్తున్న శ్రీవాసవి ట్రస్ట్ నిర్వాహకులు

ఎన్టీపీసీలో దక్షిణ రీజియన్ స్పోర్ట్స్‌మీట్ ప్రారంభం

- క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీలు


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఈడీ కేదార్ రంజన్


మార్చ్‌పాస్ట్ చేస్తున్న ఎన్టీపీసీ జట్లు

జ్యోతినగర్, జూలై 7: రామగుండం ఎన్టీపీసీలో ఆదివారం ఎన్టీపీసీ దక్షిణ రీజియన్ స్పోర్ట్స్ మీట్ (ఎస్ఆర్ఎస్ఎం) 2024 ఘనంగా ప్రారంభమైంది. పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని మహాత్మగాంధి స్టేడియంలో రామగుండం, తెలంగాణ ఎస్‌టిపిపి ఈడీ కేదార్ రంజన్ పాండు స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో దక్షిణ రీజియన్‌కు చెందిన రామగుండం, సింహాద్రి(విశాఖపట్నం) ఎన్టీపీసీ, కుడిగి ఎన్టీపీసీ (కర్నాటక), వల్లూర్(తమిళనాడు), ఎస్ఆర్‌హెచ్‌క్యూ(హైదరాబాద్) జట్లు పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా ఈడీ కేదార్ రంజన్ వివిధ జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడా జ్యోతిని వెలిగించి ఈనెల 10వరకు జరిగే పోటీను లాంచనంగా ప్రారంభించారు. పురుషులకు క్రికెట్, మహిళా ఉద్యోగులకు బ్యాడ్మింటన్ ఈవెంట్లలో పోటీలు నిర్వహిస్తున్నారు. క్రికెట్ పోటీలు మహాత్మగాంధి స్టేడియంలో, బ్యాడ్మింటన్ పోటీలు స్పందన (సీనియర్ హాల్) ఇండోర్ స్టేడియంలో జరుగుతున్నాయి. ఎన్టీపీసీ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరుగుతున్న స్పోర్ట్స్ మీట్ ప్రారంభ కార్యక్రమంలో దక్షిణ రీజియన్ హెచ్ఆర్ సీజీఎం పాణిగ్రాహి, ఎన్‌బీసీ సభ్యుడు బాబర్ సలీంపాషా, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు చిన్మయి దాస్, స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సంతోష్ తివారి, కార్యదర్శి భానేశ్వర్, గుర్తింపు కార్మిక సంగం అధ్యక్ష, కార్యదర్శులు యుగంధర్‌రావు, ఆరెపల్లి రాజేశ్వర్, ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

● క్రీడలతో బహుళ ప్రయోజనాలు..

క్రీడల వల్ల బహుళ ప్రయోజనాలున్నాయని, శారీరక, మానసిక ధారుఢ్యం పెంపొందుతుందని ఎన్టీపీసీ ఈడీ కేదార్ రంజన్ పాండు అన్నారు. దక్షిణ రీజియన్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రాంభించిన అనంతరం ఈడీ ప్రసంగిస్తూ ఎన్టీపీసీ విద్యుత్ ఉత్పత్తితో పాటు క్రీడలను ప్రోత్సహిస్తుందన్నారు. కోవిడ్ కారణంగా నాలుగేళ్లుగా ఎస్ఆర్ఎస్ఎం పోటీలను నిర్వహించ లేకపోయామని, భవిష్యత్‌లో క్రీడా టోర్నమెంట్లను నిర్వహిస్తామన్నారు. ఉద్యోగులు క్రీడలపై ఆసక్తి కనబర్చాలని తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు.

● మొదటి మ్యాచ్‌లో రామగుండం గెలుపు..

ఎస్ఆర్ఎస్ఎంలో భాగంగా మొదటి రోజు జరిగిన ప్రారంభ క్రికెట్ మ్యాచ్‌లో రామగుండం జట్టు కుడిగి ఎన్టీపీసీ జట్టుపై 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన కుడిగి జట్టు నిర్ణీత 12 ఓవర్లలో9 వికెట్లు కోల్పోయి 78 పరుగులు మాత్రమే చేసింది. 79 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన రామగుండం జట్టు 9.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది. రామగుండం బ్యాట్స్‌మెన్ వంశీ 19 బంతుల్లోనే 41 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కాగా, మహిళలకు జరిగిన బ్యడ్మింటన్ పోటీలలో సింగిల్స్, డబుల్స్‌లో రామగుండం ప్లేయర్లు గెలుపొందారు.


ఆత్మహత్య సంఘటనలో ఐదుగురిపై కేసు నమోదు


శ్రీకాంత్‌రెడ్డి (ఫైల్)

ఓదెల, జూలై 7: మండలంలోని జీలకుంటలో వంగల శ్రీకాంత్‌రెడ్డి (36) ఆత్మహత్య సంఘటనలో ఆదివారం ఇదే గ్రామానికి చెందిన గొట్టే నాగరాజు, గొట్టే యశోద, గొట్టే స్రవంతి, దండు సదయ్య, రౌతు మనోజ్ క్రాంతివీర్‌పై ఆది వారం కేసు నమోదు చేశామని. పొత్కపల్లి ఎస్ఐ అశోక్‌రెడ్డి తెలిపారు. మృతుడి తల్లి వంగల సుజాత ఐదుగురు వ్యక్తులపై పొత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వివరాలు ఇలా ఉన్నాయి. జీలకుంటకు చెందిన గొట్టె నాగరాజు, గొట్టే యశోద, గొట్టే స్రవంతి, దండు సదయ్య , రౌతు మనోజ్ క్రాంతి వీర్ కలిసి సర్వే నంబర్ 400/బి/2 లోని 2.15ఎకరాల వ్యవసాయ భూమిని అక్రమంగా కబ్జా చేయాలని కుట్రలు చేశారన్నారు. దీంతో సుల్తానాబాద్ కోర్టులో కేసువేసి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకున్నామని, ఈ ఆర్డర్ వచ్చిన తరువాత కూడా తన కొడుకును బెదిరి స్తూ ఇష్టం వచ్చినట్లు చితకబాదారని సుజాత తెలిపింది. ఇకనుంచి భూమి కాడికి వస్తే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు పెడుతామని బెదిరించారని తెలిపారు. కొడుకుతో వ్యవసాయ పనులకు వెళ్లగా అక్కడ ఉన్నవారు తమవైపు చూస్తూ తీవ్రపదజాలంతో అవమానించారని, ఇది భరించలేక తన కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. చావుకు కారకులైనా వారిపై చర్యలు తీసుకోవాలని మృతుడి తల్లి వంగల సుజాత ఫిర్యాదులో పేర్కొంది.

ప్రకృతిరమణీయం పాండవుల లొంక

- పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని కోరుతున్న ప్రజలు


పాండవలొంక నుంచి పారే జలపాతం


బండలపై పాండవుల బొమ్మలు

కాల్వశ్రీరాంపూర్, జూలై 7: మండలంలోని జాఫర్‌ఖాన్‌పేట శివారులో ఉన్న పాండవుల లొంక వర్షాకాలంలో రామగిరికొండల నుంచి వచ్చే వర్షపునీరు పాండవలొంకలో జలపాతమై చూపరులను ఎంతో ఆకట్టుకుంటుంది. ఈ గుట్ట ప్రాంతంలో పాండవులు అరణ్యవాసం చేసినప్పుడు ఇక్కడే కొన్ని రోజులు నివాసమే ఏర్పాటు చేసుకొని ఉన్నట్లుగా పెద్దలు చెబుతుంటారు. అందుకే దీనిని పాండవలొంక అని పేరు వచ్చిందని చుట్టుపక్కల గ్రామస్థులు తెలుపుతున్నారు. పాండవ లొంకలో పాండవుల బొమ్మలతో పాటు ఆంజనేయ స్వామి విగ్రహం, జలపాతం, పచ్చని చెట్లతో వర్షాకాలంలో ఈ ప్రాంతమంతా ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. జాఫర్‌ఖాన్‌పేటకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ పాండవలంక ప్రాంతానికి వెళ్లేందుకు రెండు కిలోమీటర్ల వరకు మట్టి రోడ్డు వేశారు. మరొక కిలో మీటర్ వెళ్లేందుకు దారి లేక కొండల ప్రాంతం నుంచే నడిచి పాండవులొంకకు పర్యాటకులు చేరుకుంటారు. పాండవ లొంకను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని 20సంవత్సరాలుగా ఆ ప్రాంతవాసులు సంబంధిత ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్నోసార్లు విన్నవించారు. విన్నపాలు కాగితాల వరకే పరిమితమయ్యాయని జాఫర్‌ఖాన్‌పేట, కునారం గ్రామస్తులు పేర్కొంటున్నారు. శ్రావణమాసంలో జాఫర్‌ఖాన్ పేట, కూనారం గ్రామ ప్రజలు పాండవలొంకకు వనభోజనాలకు వెళుతుంటారు. రామగిరి కొండలనుంచి పారే నీరు జలపాతమై పాండవలంక నుంచి జారి పడుతుంటే ఆ జలపాతం కింద స్నానాలు చేస్తూ ఆనంద ఉత్సవాలతో పర్యాటకులు ఆ ప్రాంతంలో గడుపుతుంటారు. అటవీ ప్రాంతం నుంచి వచ్చే నీరు ఎన్నో వనమూలికలతో కలవడంతో సర్వరోగ నివారిణి ఆ నీరు అనుకొని చుట్టుపక్కల వారు ఆ నీటిని తెచ్చుకొని తాగుతుంటారు. పాండవలొంక ప్రాంతం వెన్నంపల్లి, జాఫర్‌ఖాన్‌పేట, కూనరం ఈ మూడు గ్రామాలకు దగ్గరగా ఉంటుంది. జాఫర్‌ఖాన్‌పేట నుంచే దారి ఉన్న కారణంగా పర్యాటకులు వర్షాకాలంలో ఈ ప్రాంతాన్ని సందర్శిస్తుంటారు. జాఫర్‌ఖాన్‌పేట గ్రామం నుంచి పాండవ లొంక ప్రాంతం వరకు రహదారిని నిర్మించి, ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతాన్ని సందర్శించిన పర్యాటకులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రభుత్వం కోరుతున్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకుల అరెస్ట్

పాలకుర్తి, జూలై 7: బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కన్నాల టోల్ ప్లాజా వద్ద అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆదివారం బసంత్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. టోల్ ప్లాజా వద్ద స్థానిక పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన రామరావుపల్లి గ్రామానికి చెందిన రావుల నవీన్, గొల్లపెల్లి నరేంద్రలను తనిఖీ చేశారు. వారి వద్ద గంజాయి లభించినట్లు, వారు మహారాష్ట్ర ప్రాంతం నుంచి తీసుకువస్తునట్లు తెలిసిందని పోలీసులు తెలిపారు.

గంజాయి సరఫరా నిందితులపై కేసు

రామగిరి, జూలై 7: గంజాయి సరఫరా చేస్తూ పట్టుబడిన ఐదుగురు నిందితులను ఆదివారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు రామగిరి పోలీస్‌స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సందీప్‌కుమార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మండలంలోని లద్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఓసీపీ-2 వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా నాగేపల్లి గ్రామానికి చెందిన కొండవేన అనిల్, తన స్నేహితులు కొండపాక రవీకిరణ్, జాడి రాజేష్, ఎరుకల భాస్కర్, సుతారి శ్రీకాంత్ అనే వ్యక్తులు మోటర్ సైకిల్స్‌పై శనివారం నాగేపల్లి ఎక్స్‌రోడ్ వైపు గంజాయి విక్రయానికి వెళ్తుండగా పోలీసుల తనిఖీల్లో పట్టుపడినట్లు సీఐ తెలిపారు. వారి వాహనాలతో పాటు సెల్‌ఫోన్‌లను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. నిందితుల వద్ద పట్టుకున్న గంజాయి విలువ రూ. 75,000 వరకు ఉంటుందని అంచనా వేశారు. నిందితులపై కేసు నమోదు చేసి మంథని కోర్టులో హాజరుపరిచినట్టు తెలిపారు. ఎవరైనా గంజాయి అమ్మడం కానీ తాగడం చేసినట్లైయితే చర్యలు చేపడతామని సీఐ హెచ్చరించారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి


వేణు(ఫైల్)

పెద్దపల్లిటౌన్, జూలై 7: లారీ ఢీకొన్న ఘటనలో ఆదివారం ఓ వ్యక్తి మృతి చెందాడు. జిల్లా కేంద్రంలోని హన్మాన్‌నగర్‌కు చెందిన కాసనగొట్టు వేణు(50) ఎల్ఐసీ ఏజెంటుగా, మెడికల్ స్టోర్ నడుపు కుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం కమాన్‌పూర్ మండలం గుండారం వెళ్తుండగా మంథని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద మంథని వైపు మలుపు తిప్పుతుండగా గోదావరిఖని నుంచి వస్తున్న బూడిద ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో వేణుకు తీవ్ర గాయాలు కాగా కరీంనగర్‌కు తరలించారు. అక్కడి ఆస్పత్రి వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. మృతుడు వేణు భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కొడుకులు సాయివిఘ్నేష్, అనీష్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం


శంకర్(ఫైల్)

సుల్తానాబాద్, జూలై 7: సుల్తానాబాద్ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. సుల్తానాబాద్ సుభాష్‌నగర్‌కు చెందిన న్యాతరి శంకర్ (50) అనే వ్యక్తి కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆదివారం రాత్రి కూలీ పని చేసుకుని ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా యాదవనగర్ రైల్వేస్టేషన్ రోడ్డు వైపు వస్తున్న భారీ క్రేన్ ఢీకొంది. దాంతో శంకర్ అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడికి భార్య రజితతో పాటు కూతురు స్వప్న, కొడుకు శ్రీనివాస్ ఉన్నారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని ప్రమాదం జరిగిన తీరు ఆరా తీశారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ అస్పత్రికి తరలించారు.

కన్నుల పండవగా పెద్దమ్మ బోనాల జాతర





బోనాల శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు, బోనం ఎత్తుకున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల, జూలై 7: ఆషాడమాసం పురస్కరించుకోని పట్టణంలోని ముదిరాజు సంఘ ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించిన పెద్దమ్మ బోనాల జాతర కన్నుల పండవగా సాగింది. పట్టణంలోని ముదిరాజు సంఘ సభ్యుల ఆద్వర్యంలో అయిలాపూర్ రోడ్డులోని పెద్దమ్మ దేవాలయంలో పోతరాజులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించంగా మహిళలు బోనాల నెత్తిన పెట్టుకోని శోభయాత్ర నిర్వహించారు. శోభయాత్ర పట్టణంలోని పలు వార్డుల నుండి శోభయాత్రగా అయిలాపూర్ రోడ్డు వద్దకు వచ్చిన బోనాలతో వచ్చిన మహిళలు సమూహంగా ఏర్పడి పెద్దమ్మ దేవాలయం వరకు శోభయాత్ర నిర్వహించారు. శోభయాత్రలో పోతరాజుల నృత్యాలు అకటుకున్నాయి. వర్షాలు విరివిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు ఆరోగ్యవంతుగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు పెద్దమ్మకు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జు జువ్వాడి నర్సింగ రావులు వేరువేరుగా బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కాగా బోనాల జాతరతో అయిలపూర్ రోడ్డు పూర్తిగా సందండిగా మారింది. ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘ నాయకులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: పట్టణంలోని కొంగు బంగారంగా కొలిచిన వారి కోరికలు తీర్చే పెద్దమ్మతల్లిగా పేరుగాంచిన ఆలయం బోనాల జాతరను ముదిరాజ్ లు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆలయంలోని అమ్మవారిని ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకోని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భక్తులు భక్తి శ్రద్ధలతో బోనం తయారు చేశారు. బోనంను నెత్తిన ఎత్తుకోని డప్పుచప్పుల మధ్య పెద్ద సంఖ్యలో భక్తులు ఊరేగింపుగా మంగళహారతులతో పెద్దమ్మతల్లి ఆలయంకు బయులు దేరారు. బోనంతో భక్తులు ఆలయం చుట్టు ప్రదిక్షణాలు చేసి సమర్పించుకోని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావులు బోనం నెత్తిన ఎత్తుకొన్ని భక్తులతో ఊరేగింపులో పాల్గొన్నారు. అమ్మ వారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, ముదిరాజ్ కుల సంఘం సభ్యులు, భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

● ఘనంగా పోచమ్మ బోనాలు..

కోరుట్ల రూరల్: మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాల జాతర ఘనంగా జరిగింది. గంగపుత్రలు చేప వల, ద్యావతి రాజులు పోతరాజుల విన్యాసాలు డప్పు చపుల్ల మధ్య బోనాల శోభయాత్ర గ్రామస్తులు జరిపారు. గ్రామంలోని పురవీదుల గుండా బోనాల శోభయాత్రను మహిళలు నిర్వహించంగా పోతరాజుల నృత్యాలు అకట్టుకున్నాయి. గ్రామ శివారులోని పోచమ్మ దేవాలయం వరకు మహిళలు బోనాల శోభయాత్ర నిర్వహించి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు విరివిగా కురిసి పంటలు బాగా పండాలని ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం వనబోజన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్: సిరిసిల్ల అర్బన్ పరిధిలోని రగుడు గ్రామంలో ఆదివారం అన్నీ కుల సంఘాల ఆద్వర్యంలో పోచమ్మ బోనాలతో పాటు వనభోజనాలు చేపట్టారు. అషాడం అరంభం కావడంతో గ్రామంలోని గ్రామాభివృద్ధి కమిటీ ఆద్వర్యంలో అన్నీ కుల సంఘాల ఆద్వర్యంలో ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలతో డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా గ్రామంలోని పోచమ్మ ఆలయానికి వెళ్లి బోనాలతో నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించి ఈ వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురవాలంటూ ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోచవేని సత్యఎల్లయ్యతో పాటు అన్నీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మెట్‌పల్లిలో బోనాలతో మహిళలు



బోనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

వైభవంగా జగన్నాథ రథయాత్ర



రథయాత్రలో స్వామి వారి హారతి తీసుకుంటున్న ఎమ్మెల్యే సంజయ్

మెట్‌పల్లి, జూలై, 7: పట్టణంలో హరే రామా హరే కృష్ణ నామశారంతో జగన్నాథ రథయాత్ర వైభవంగా జరిగింది. ఆదివారం పట్టణంలోని కీర్తి ఫంక్షన్ హాల్ వద్ద రథంలో బలరాముడు, సుభద్రదేవి, జగన్నాథ ఉత్సవమూర్తులను ఏర్పాటు చేసిన కృష్ణం వందే జగద్గురుం పెద్దాపూర్ ఇస్కాన్ భక్తులు రథయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలోని అయ్యప్ప టెంపులు మీదుగా పోలీసుస్టేషన్, కొత్తబస్టాడ్, పాత బస్టాండ్, రాజకళమందిర్, ఏఎంసీ మార్కెట్, బస్‌డీపో మీదుగా వెంకట్ రెడ్డి వరకు రథయాత్ర కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించారు. పట్టణంలోని పురవీధులన్ని సర్వాంగా సుందరంగా ముస్తాబు చేస్తూ అందమైన ముగ్గులు వేశారు. రథయాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మరె రామా హరే కృష్ణ అంటూ తాడును లాగుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించి హారతీ స్వీకరించారు. అనంతరం యాత్రలో పాల్గొని పురవీధులను శుభ్రం చేశారు. అదే విధంగా కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి నర్సింగరావు పాల్గొన్నారు. స్వామి వారి సంకీర్తనం, ప్రవచణం, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య మంగళ హారతిలతో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులతో వారు కలిసి రథయాత్రాన్ని లాగుతూ ముందుకు సాగారు. అనంతరం భక్తుకలు అన్న ప్రసాదం అందజేశారు. యాత్ర విజయవంతంగా జరగడానికి మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, ఇస్కాన్ నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.



రథయాత్రలో పాల్గొన్న భక్తులు

తాడిచెట్టు పైనుంచి పడి
గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

ఎల్లారెడ్డిపేట, జూలై 7: తాటి చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు కింద పడి గీతా కార్మికుడు పొన్నం దేవరాజ్ గౌడ్ తీవ్ర గాయాల పాలైన సంఘటన ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌లో ఆదివారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు.. గ్రామంలోని దేవరాజుగౌడ్ గీతా కార్మిక వృత్తిలో కొనసాగుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రోజులాగే కల్లు తీసేందుకు గ్రామ శివారులోని తాటి చెట్ల వద్దకు వెళ్లాడు. చెట్టు పైకెక్కి తీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడు. అక్కడే ఉన్న పలువురు గీత కార్మికులు తీవ్ర గాయాల పాలైన దేవరాజుగౌడ్‌ను సిరిసిల్ల లోని ఆసుపత్రికి తరలించారు. అతని ఎడమకాలు విరిగిపోయింది. కాగా దేవరాజ్ గౌడ్ కు మెరుగైన వైద్యం అందించడంతోపాటు ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గీతా కార్మిక సంఘం నాయకులు మల్లేష్, సతీష్, కృష్ణ స్వామి ఎల్లయ్య, దేవయ్య, ప్రభాకర్ లు కోరారు.

ద్విచక్రవాహనంతో పరారీ..
పట్టుకున్న యువకులు

మల్యాల, జూలై 7: పంట చేల వద్ద నిలిపిన ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తి తీసుకొని పరారీ కావడంతో యువకులు వెంబండించి పట్టుకొని పోలీసులకు అప్పగించారు. మండలంలోని ముత్యంపేటకు చెందిన శ్రీనివాస్‌రావు అనే రైతు మల్యాల క్రాస్ రోడ్డు సమీపంలో పంట చేల వద్ద తన ద్విచక్రవాహనంను నిలుపగా ఓ వ్యక్తి దాన్ని తీసుకొని జగిత్యాల వైపు వెళ్లాడు. మల్యాల క్రాస్ రోడ్డు వద్ద వాహనాన్ని గుర్తుపట్టిన కొందరు యువకులు వెంబడించారు. అయితే అతివేగంతో వెతుతుండడం వల్ల అదుపుతప్పి పడిపోవడంతో నూకపల్లి స్టేజి వద్ద వాహనంతో పాటు సదరు వ్యక్తి పట్టుబడ్డాడు. దీంతో అతన్ని పోలీసులకు అప్పగించారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ ప్రాంత వాసిగా ఆ వ్యక్తి తన వివరాలు తెలిపాడు.

ఎస్సారెస్పీలోకి 2,315 క్యూసెక్కుల నీరు

జగిత్యాల, జూలై 7 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ఆదివారం వరద నీరు వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో పాటు, బాబ్లీ గేట్లు ఎత్తివేయడంతో ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి 2,315 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వాటర్ వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 90.323 సామర్థ్యానికి గానూ ప్రస్తుతం 11.702 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాగా మిషన్ భగీరథ అవసరాలకు, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 479 క్యూసెక్కుల నీటిని వదిలారు. ఇదిలా ఉండగా జూన్ 1వ తేది నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టులోకి 5.680 టీఎంసీల వరద నీరు వచ్చి చేరింది.

వరదకాలువకు మరమ్మతులు కరువు

● కోతలకు గురవుతున్న కాలువ ● బ్రిడ్జిలపై ప్రమాదకరంగా గోతులు ● పొంచి ఉన్న ప్రమాదం.. పట్టని అధికారులు



ముత్యంపేట శివారులో వంతెనపై ప్రమాదకర గోతులు



రామన్నపేట శివారులో కాలువలో వేసిన ఇసుక మేటలు

మల్యాల, జూలై 7: వరదకాలువ మరమ్మతులకు నోచుకోవడం లేదు. కాలువ పక్కల కోతలకు గురవుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. కాలువపై రాకపోకలకు ఏర్పాటు చేసిన బ్రిడ్జిలపై ప్రమాదకరంగా గోతులు ఏర్పడి ప్రమాదాలు జరుగడమే కాకుండా బ్రిడ్జిలకు ప్రమాదం పొంచి ఉన్నా నిర్లక్ష్యం వహించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని రాంపూర్ నుంచి సర్వాపూర్ వరకు దాదాపు 10 కిలోమీటర్లకు పైగా వరద కాలువ ఉండగా రామన్నపేట, నూకపల్లి, మల్యాల, ముత్యంపేట, సర్వాపూర్ తదితర గ్రామాల వద్ద కాలువ వర్షపు నీటికి కోతలకు గురైంది. కోతలకు గురి కావడంతో పెద్ద గోతులు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. నూకపల్లి శివారులో గతంలో పెద్ద ఎత్తున కోతకు గురి కావడంతో అధికారులు తాత్కలిక మరమ్మతులు చేపట్టిన్నప్పటికీ మిగితా చోట్ల ఎలాంటి మరమ్మతులు చేయలేదు. దీంతో రామన్నపేట, మల్యాల శివారులో కోతలకు గురైన చోట కాలువలో ఇసుక కుప్పలు ఏర్పడ్డాయి. కాగ వర్షాకాలంలో నూకపల్లి శివారులో గ్రామం పక్కనే కాలువ ఉండడంతో గ్రామంలోని నీరు కాలువలోకి వెళ్లడం, కాలువ పొంగడంతో గ్రామస్తులు ప్రతి ఏటా బిక్కుబిక్కుమంటున్నారు. అయిన అక్కడ కాలువను పూడ్చివేసే చర్యలు తీసుకోకపోవడంతో గ్రామస్థులు మండిపడుతున్నారు.

● బ్రిడ్జిలపై ప్రమాదకర గోతులు..

వరదకాలుపై గత బ్రిడ్జిలపై ప్రమాదకరంగా గోతులు ఏర్పడ్డాయి. రామన్నపేట, మల్యాల, ముత్యంపేట, సర్వాపూర్ గ్రామాల వద్ద కాలువ వంతెనల వద్ద ప్రమాదకరంగా గోతులు ఏర్పడ్డాయి. వర్షపు నీరు వెళ్లకుండా వ్యర్థాలు నిండిపోవడంతో వంతెనపైనే నీరు నిలుస్తున్నాయి. దీంతో వంతెనపై గోతులు ఏర్పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కనీస మరమ్మతులు చేయకపోవడం, బ్రిడ్జిలపై కంకర, స్టీలు తేలి ద్విచక్రవాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవతున్నారు. ఇప్పటికైనా అధికారులు మరమ్మతు చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు కూడా చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.

వేములవాడ నుంచి
అరుణాచల క్షేత్రానికి లగ్జరీ బస్సు

భగత్‌నగర్, జూలై 7: వేములవాడ నుంచి తమిళనాడులోని అరుణాచల క్షేత్రానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు కరీంనగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎస్.సుచరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21న గురుపౌర్ణమిని పురస్కరించుకొని 19వ తేదీ రాత్రి 8 గంటలకు వేములవాడలో బయలుదేరిన బస్సు 9 గంటలకు కరీంనగర్ చేరుకుంటుందన్నారు. కరీంనగర్ నుంచి అరుణాచల క్షేత్రానికి వెళ్లే దారిలో కాణిపాకం వరసిద్ధి వినాయక దేవస్థానం, తమిళనాడులోని వేలూర్ శ్రీ మహాలక్ష్మి టెంపులు గోల్డెన్ టెంపుల్ దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. 20న శనివారం రాత్రి అరుణాచల క్షేత్రానికి చేరుకుంటుందన్నారు. అరుణాచల గిరి ప్రదక్షిన దర్శనం అనంతరం 21న సాయంత్రం 5 గంటలకు బయలుదేరి తిరుగు ప్రయాణంలో గద్వాల అలంపూర్‌లోని జోగు లాంబ దేవస్థానం మీదుగా 22వ తేదీ ఈసాయంత్రం 6 గంటలకు కరీంనగర్ నుంచి వేములవాడ చేరుతుందన్నారు. ఈ ప్రత్యేక బస్సులో పెద్దలకు 4,500 రూపాయలు, పిల్లలకు 3800 రూపాయల ఛార్జీలు వసూలు చేస్తారన్నారు. ముందస్తు రిజర్వేషన్ కోసం ఆర్టీసీ వెబ్‌సైట్‌లో సర్వీసు నంబర్ 75555ను ఎంపిక చేసుకుని ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాలన్నారు.

అలుగునూర్‌లో దొంగల బీభత్సం

- ఓ ఇంట్లో, ఆలయంలో దొంగతనం
- బంగారం, నగదు అపహరణ



ఆధారాలను సేకరిస్తున్న క్లూస్ టీం

తిమ్మాపూర్, జూలై 7: మండలంలోని అలుగునూర్‌లో దొంగలు బీభత్సం సృష్టించారు. రాజీవ్ రహదారికి సమీపంలో ఉన్న ఓ ఇంట్లో, ఎల్లమ్మ ఆలయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఎల్ఎండీ ఎస్ఐ చేరాలు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అలుగునూర్‌లోని సింగిరెడ్డి అనంతరెడ్డి ఆదివారం మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి బంధువుల ఇంట్లో ఫంక్షన్‌కి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళంతో పాటు ఇంట్లో ఉన్న బీరువ పగలగొట్టి ఉన్నట్లు గమనించి ఎల్ఎండీ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఎల్ఎండీ ఎస్సై చేరాలు, క్లూస్ టీం సహకారంతో దర్యాప్తు చేశారు. ఇంట్లో నుంచి ఐదు తులాల బంగారం, 23వేల నగదు చోరీకి గురైంది. అదేవిధంగా అలుగునూర్‌లోని ఎల్లమ్మ ఆలయంలో అర్ధరాత్రి ఓ దొంగ ఆలయంలోకి చొరబడి దొంగతనానికి పాల్పడ్డట్టు గుర్తించారు. ఆలయం ద్వారాలు తాళాలు పగళగొట్టి ఉండటంతో అనుమానం రాగా లోనికి వెళ్లి పరిశీలించగా ఆలయంలో ఉండే హుండీని పగల గొట్టి ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. దొంగతానానికి సంబంధించి సీసీ ఫుటేజ్‌లో ఒక వ్యక్తి ఆలయం తాళాలు పగలగొట్టి ఆలయంలోకి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డట్లు గుర్తించారు. ఆలయంలో మూడు గ్రాముల బంగారం, ఐదు వేల రూపాయలు చోరీ జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు ఎల్ఎండీ ఎస్సై చేరాలు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నిర్మించారు.. నిర్లక్ష్యంగా వదిలేశారు

- మినీట్యాంక్ బండ్‌కు నిర్వహణ కరువు

చొప్పదండి, జూలై 7: నియోజకవర్గానికి ఒక మినిట్యాంక్ బండ్‌ను నిర్మించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా చొప్పదండిలో కోట్లాది రూపాయలతో చేపట్టిన మినిట్యాంక్ బండ్ నిర్లక్ష్యానికి గురవుతోంది. 2017లో రాష్ట్రప్రభుత్వం చొప్పదండి నియోజకవర్గ కేంద్రానికి ఒక మినీట్యాంక్ బండ్‌ను మంజూరు చేసింది. చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలో నిర్మించాల్సిన మినీట్యాంక్‌బండ్‌ను రేవెల్లిలో పనులు చేపట్టారు. మిషన్ కాకతీయలో భాగంగా చెరువును మినీట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దారు. రాజకీయ కారణాల కారణంగా నియోజకవర్గ కేంద్రమైన చొప్పదండిలోని కుడి చెరువును కాదని రెవెల్లి పెద్ద చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా ప్రకటించి అభివృద్ధి చేశారు. మండలంలోని రెవెల్లిలో పెద్ద చెరువును 2017లో ఆరు కోట్ల 55 లక్షలతో మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేశారు. ఈ నిధులతో చెరువులోని పూడిక మట్టిని తొలగించి కట్టను బలపరిచారు. కట్టపై రెయిలింగ్, ఫుట్‌పాత్, వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేశారు. పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దారు. ఆ తర్వాత నిర్వాహణ మరిచారు. ప్రస్తుతం మినీ ట్యాంక్ బండ్ రూపు కోల్పోయింది. రెయిలింగ్ మొత్తం తుప్పు పట్టిపోగా, వాకింగ్ ట్రాక్ పగుళ్లు ఏర్పడ్డాయి. పిచ్చిమొక్కలు పెరిగి నడవలేని పరిస్థితి ఏర్పడింది. చెరువు కట్ట వర్షాలకు కోతకు గురికాగా ఆరేళ్లుగా ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. మినీట్యాంక్ బండ్‌పై ఎలాంటి ఆహ్లాదకరమైన వాతావరణం లేకపోగా చెరువుకట్ట సైతం బలహీనపడుతోంది. మినీ ట్యాంక్‌బండ్‌పై లైటింగ్, చిన్నారులకు ఆట వస్తువులు ఏర్పాటు చేయాల్సి ఉండగా నిధులు సరిపోక ఏర్పాటు చేయలేదు. రాత్రిపూట మాత్రం మినీ ట్యాంక్ బండ్ మందుబాబులకు అడ్డాగా మారిందని గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మినీ ట్యాంక్‌బండ్‌కు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చెరువుకట్టను మరమ్మతు చేసి అభివృద్ధి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



నిరుపయోగంగా మారిన ట్రాక్



కోతకు గురవుతున్న చెరువు కట్ట

కొండగట్టులో కోరుట్ల వాసి ఆత్మహత్యాయత్నం

మల్యాల, జూలై 7: దిగువ కొండగట్టులోని బస్‌స్టాండ్ వద్ద కోరుట్లకు చెందిన ఓ వ్యక్తి క్రిమిసంహరక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోగా స్థానిక నాయకులు 108, పోలీసులకు సమాచారం అందించడంతో పాటు ఆసుపత్రికి తరలించారు. కోరుట్ల ప్రకాష్ నగర్‌కు చెందిన వాసాల వేణు అనే వ్యక్తి క్రిమిసంహారక మందు తాగి పడిపోయి వాంతులు చేసుకుంటున్నాడు. మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, స్థానికులు గమనించి డయల్ 100, 108కు సమాచారం అందించారు. దీంతో బ్లూకోల్ట్ పోలీసులు సంపత్ అక్కడకు చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు. అతన్ని చికిత్స కోసం అంబులెన్స్‌లో జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతను కోలుకుంటున్నట్లు తెలిసింది.

బాలుడిని కొట్టిన ఆయాకు మెమో జారీ

కథలాపూర్, జూలై 7 : మండలంలోని బొమ్మెనలో అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీనాథ్ అనే బాలుడిని చెంపపై కొట్టిన ఘటనలో ఆయా రాజనర్సుకు మెమో జారీ చేసినట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించి ఆలనా, పాలనా చూసుకోవాల్సిన ఆయా బాలుడిని కొట్టి తీవ్రంగా గాయపరిచినట్టు ఐసీడీఎస్ అధికారులతో పాటు తహసీల్దార్, ఎంపీడీఓ, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు బాధితుని తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. దీంతో మెట్‌పల్లి ప్రాజెక్ట్ సీడీపీఓ తిరుమలాదేవి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఈ సంఘటనపై ఆయాకు మెమో జారీ చేసి వాంగ్మూలం కోరినట్టు తెలిపారు.

డబ్బులు తీసుకొని పారిపోయిన డ్రైవర్ అరెస్టు



డ్రైవర్ అరెస్టును చూపుతున్న పోలీసులు

జగిత్యాల, జూలై 7 (ఆంధ్రజ్యోతి): యజమానికి మోసం చేసి డబ్బులతో పారిపోయిన డ్రైవర్‌ను జగిత్యాల పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో సీఐ వేణుగోపాల్ అరెస్టు వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ నగరానికి చెందిన ఛైల్ సింగ్ తెలంగాణ ప్రాంతానికి ఫైబ్రోస్ ఎలక్ట్రికల్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్‌గా ఉన్నాడు. తన కంపెనీ లావాదేవీలకు సంబంధించిన విషయంలో ఛైల్ సింగ్ స్వయంగా వెళ్లి కలెక్షన్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రాజస్థాన్ ప్రాంతానికి చెందిన దయరాం సింగ్‌ను ఏడాది క్రితం తన కారు డ్రైవర్‌గా ఛైల్ సింగ్ నియమించుకుని వ్యాపారం చేస్తున్నాడు. గత నెల 26వ తేదీన ఛైల్ సింగ్ నిజామాబాద్, ఆదిలాబాద్ తదితర పట్టణాల్లో తన కంపెనీకి సంబంధించిన కలెక్షన్ చేసుకుని జగిత్యాలకు చేరుకున్నారు. కారును యావర్ రోడ్డులోని పార్క్ వద్ద పార్కింగ్ చేసి ఛైల్ సింగ్ కలెక్షన్ కోసం వెళ్లి తిరిగి వచ్చేసరికి కారులో ఉన్న డ్రైవర్ దయరాం సింగ్ కనబడలేదు. కలెక్షన్ చేసిన రూ. 15 లక్షల నగదుతో తన డ్రైవర్ దయారాం సింగ్ తనను మోసం చేసి ఉడాయించాడని పోలీసులకు ఫిర్యాదు చేయగా జగిత్యాల టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఆదివారం జగిత్యాల బస్టాండులో గాలింపులు జరుపుతుండగా అనుమానాస్పదంగా దయారాం పట్టుబడ్డాడు. అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా రూ. 12.10 లక్షలు నగదు, రెండు బిల్ బుక్స్ ఉన్నట్లుగా గుర్తించారు. నగదును స్వాధీనం చేసుకొని, దయారాంను అరెస్టు చేసినట్లు పోలీసులు వివరించారు.

హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం..
మెట్‌పల్లి యువకుడి మృతి



బాసని వంశీ(ఫైల్)

మెట్‌పల్లి, జూలై, 7: మెట్‌పల్లి పట్టణానికి చెందిన బాసని వంశీ(20) అను యువకుడు హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు స్నేహితులు ఆదివారం తెలిపారు. పట్టణానికి చెందిన బాసని రవి, లక్ష్మి దంపతుల కుమారుడు హైదరాబాద్‌లోని ప్రైవేట్ కళాశాలలో బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. శనివారం రాత్రి బాలు అను మిత్రునితో కలిసి ద్విచక్ర వాహనంపై అమీర్‌పేట నుంచి మెహిదీపట్నంకు బయలుదేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నగా బాసని వంశీ అక్కడిక్కడే మృతి చెందగా బాలు గాయాలపాలైనాడు. ఉన్న ఒక్కగానొక్క కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడాని తెలియడంతో కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి.

అనాథలైన చిన్నారులకు ఆర్థిక సహాయం

కొడిమ్యాల, జూలై 7 : మండలంలోని తిప్పయ్యపల్లి గ్రామంలో తల్లిదండ్రుల మృతితో అనాథలైన చిన్నారులకు దాతలు ఆదివారం ఆర్థిక సహాయం అందించారు. కొత్తపల్లి కిషన్, పూజ దంపతులు ఇద్దరు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందటంతో కుమారుడు మణిదీప్, దివ్యశ్రీ అనాదలైనారు. ఆదివారం చిన్నారులకు గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామంలోని 'మేము సైతం' సేవా సమితి సభ్యులు 10,500 రూపాయల నగదు ను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు అందజేత

ధర్మపురి, జూలై 7: అల్పనీ తెలంగాణ కమ్యూనిటీ (ఏటీసీ) న్యూయార్క్, యూఎస్ఏ సంస్థ సౌజన్యంతో ధర్మపురి పట్టణానికి చెందిన పెద్దంభట్ల రాజేంద్రప్రసాద్ శారదా మహిళా మండలికి 5 కుట్టు మిషన్లు ఆదివారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ 3 వ వార్డు కౌన్సిలర్ సంగనభట్ల సంతోషీ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, శారదా మహిళా మండలి అధ్యక్షురాలు మధ్వాచారి విజయలక్ష్మి, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఇందారపు రామయ్య, వ్యవసాయ సైంటిస్ట్ కొరిడె దత్తాత్రి, నందగిరి గిరిధర్, బల్యాపెల్లి లింగన్న, సంగనభట్ల నరేందర్, మధ్వాచారి రాంకిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఐదు నెలల పాపకు..
నోబెల్ వరల్డ్ రికార్డులో చోటు


అవార్డుతో చిన్నారి ఐరా, తల్లిదండ్రులు

కథలాపూర్, జూలై 7: ముద్దులొలికే ఆ చిన్నారికి సరిగ్గా మాటలు కూడా రావు. కానీ ఏకంగా నోబెల్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకుంది. జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని సిరికొండకు చెందిన ఐదు నెలల పాప అతి చిన్న ప్రాయంలోనే ప్రతిభ కనబరచడంతో పాప తల్లిదండ్రుల ఆనందానికి అవధుల్లేవు. మారిశెట్టి మహేందర్-నిత్యశ్రీ దంపతులకు ఐరా అనే ఐదు నెలల పాప ఉంది. చిన్నారి మూడు నెలల ప్రాయంలోనే కూరగాయలు, జంతువులు, పక్షులు, తినుబండారాల వంటివి 135 ఫ్లాష్ కార్డులు చూపిస్తూ అడిగేవారు. దీంతో చిన్నారి టక్కున వారు అడిగిన కార్డును గుర్తుపట్టి తన చేతులతో పట్టుకోవడాన్ని తల్లిదండ్రులు గ్రహించి దానిని వీడియోలో భద్రపరుచుకున్నారు. పాప తల్లిదండ్రులు నోబెల్ వరల్డ్ రికార్డు సంస్థ ప్రతినిధులకు చిన్నారి ప్రతిభ గురించి ఫోన్‌లో సమాచారం అందించారు. పాపకు ఫ్లాష్ కార్డులు చూపిస్తూ తీసిన వీడియోను సంస్థ ప్రతినిధులకు రెండు నెలల క్రితం మెయిల్ ద్వారా పంపించారు. ఈ మేరకు వీడియో సందేశాలను చూసిన ప్రతినిధులు చిన్నారి ప్రతిభను గుర్తించి అవార్డుకు ఎంపిక చేస్తూ మెయిల్ పంపించారు. శనివారం నోబ్ వరల్డ్ రికార్డుకు సంబంధించి ధ్రువీకరణపత్రం పంపించారు.

ప్రజల సహకారంతోనే అభివృద్ధి

మెట్‌పల్లి మాజీ జడ్పీటీసీ కాటిపల్లి రాధశ్రీ


జడ్పీటీసీ రాధశ్రీ దంపతులను సన్మానిస్తున్న నాయకులు, గ్రామస్థులు

మెట్‌పల్లి రూరల్, జూలై, 7 : మండలంలో ప్రజల సహకారంతోనే అభివృద్ధి చేశానని, ప్రజా సేవ చేసే అవకాశం కల్గిందని మెట్‌పల్లి మాజీ జడ్పీటీసీ కాటిపల్లి రాధ-శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఐదు ఏళ్ల పదవి కాలం పూర్తి కావడంతో ఆదివారం మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో జడ్పీటీసీ దంపతులతో పాటు గ్రామ ఎంపీటీసీ తేలుకంటి శంకరయ్యలను గ్రామస్థులు, నాయకులు పూ మాలు, శాలువలతో ఘణంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు ఏళ్ల పాలనలో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచ డానికి సహ కరించిన ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలకు, జడ్పీటీసీగా గెలుపొందడానికి సహకరించిన పెద్దాపూర్ గ్రామస్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కరోనా విపత్కర సమయంలో వ్యాధి సోకిన వారి ఇండ్ల వద్దకు వెళ్లి కావాల్సిన సదుపాయాలు అందజేయడం, మండలంలోని ప్రజలకు టెస్టులు చేయించడంతో పాటు కోవిడ్‌తో మృతి చెందిన వారి దహన సంస్కారాల్లో ముందుండమే కాకుండా అభివృద్ధికి నిరంతరం కృషి చేసారని నాయకులు, గ్రామస్థులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మిట్టపల్లి నారాయణరెడ్డి, నాయకులు దోతుల రమేష్, చెపూరి శేఖ ర్‌రెడ్డి, భైరి సురేష్, సంతోష్‌రెడ్డి, దశగౌడ్, విలాస్‌గౌడ్, గంగారెడ్డి, రమేష్‌గౌడ్, రఘు, రమణ, మల్లేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

51 ఏళ్లకు ఆత్మీయ సమ్మేళనం


అపూర్వ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కోరుట్ల, జూలై 7 : ఇంటర్ మీడియట్ పూర్తి చేసి యువకులుగా విడిపోయి 51 ఏళ్ల తరువాత వృద్ధులుగా కలుసుకుని ఆత్మీయ సమ్మేళనంగా ఏర్పడి పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. విద్యార్థి దశ నుంచి ఉద్యోగ దశను పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పట్టణంలోని ఓ కళ్యాణ భవనంలో ఆత్మీయ సమ్మేళనంగా ఏర్పడి సందడి చేసారు. పట్టణంలోని జూనియర్ కళాశాలలో 1973-75 ఇంటర్ మీడియట్ చదివిని విద్యార్థులు ఒక వేదికపై కలిసి పాత జ్ఞాపకాలు నెమరవేసుకున్నారు. ప్రస్తుతం వారు చేస్తున్న విధుల గురించి చర్చించుకున్నారు. విద్యార్థి దశలో వారు చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకోని సంబరాలు జరుపుకున్నారు. అప్పటి సినిమా, జానపద గేయాలను ఆలపిస్తూ సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సింగిరెడ్డి నారాయణ రెడ్డి, సాయన్న, నర్సయ్య, శ్యామ్‌లు, ప్రభాకర్, మురళి, విశ్వనాథం, అశోక్, మేడి కిషన్, కృష్ణమూర్తి, రమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

కోనరావుపేట, జూలై 7 : ప్రభుత్వ పాఠశాలల్లో కాంగ్రెస్ సర్కారు నాణ్యమైన విద్యను అందిస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సుద్దాల గ్రామానికి చెందిన ఎర్రవెల్లి అక్షిత, లక్ష్మం అక్షయ ప్రభుత్వ పాఠశాలలో చదివి త్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. ఆయన నివాసంలో ఆదివారం విద్యార్థులను సన్మానించారు. పేద కుటుంబంలో పుట్టిన అక్షయ, అక్షిత త్రిపుల్ ఐటీలో సీటు సాధించడం సంతోషకరమన్నారు. కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖకు పెద్దపీట వేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు కచ్చకాయల ఎల్లయ్య, బాల్‌రెడ్డి, నీరటి సంజీవ్, ఎర్రవెల్లి విజయ్, ఉప్పుల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో గోల్డ్ మెడల్

ధర్మపురి,జూలై 7: ఖమ్మంలో ఈ నెల 7న నిర్వహించిన సినియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ధర్మపురి మగ్గిడి మోడల్ స్కూల్స్‌కు చెందిన ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థి శ్రావణి గోల్డ్ మెడల్ సాధించింది. బాడీ వెయిట్ 47 కేటగిరీలో బెంచ్ ప్రెస్ మొత్తం 250 కేజీల బరువు నెత్తి ఆమె గోల్డ్ మెడల్ సాధించింది. ప్రిన్సిపాల్ బుచ్చన్న అభినందించారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు


జగిత్యాలలో కేక్ కట్ చేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు


ధర్మపురి మండల కేంద్రంలో..

జగిత్యాల అర్బన్, జూలై 7: సామాజిక, మానవతా ఉద్యమాల్లో ఎమ్మార్పీఎస్ పాత్ర చరిత్ర పుటల్లో పదిలమని మహజన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ దుమాల గంగారాం అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ సంఘ 30వ ఆవిర్భావ వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30ఏళ్లుగా సామాజిక, మానవత ఉద్యమాలతో అనేక ఆటు పోట్లు అధిగమిస్తూ, కుట్రలను చేధిస్తూ ఎమ్మార్పీఎస్ సంస్థ ప్రస్థానం ముందుకు సాగుతుందన్నారు. దీనికి కారణం మందకృష్ణ సమర్థవంతమైన నాయకత్వమేనని అన్నారు. డెబ్బైఐదేళ్ల స్వాతంత్ర్య భారతావని చరిత్రలో సుదీర్ఘంగా నడుస్తున్న అతిపెద్ద ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమేనని అన్నారు. ఎస్సీవర్గీకరణ ఉద్యమంతో వర్గీకరణ సాధించడం ద్వారా 25వేల ఉద్యోగాలను సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నురుగు శ్రీను, బెజ్జంకి సతీష్, బాలె శంకర్, దుమాల గంగాధర్, భోనగిరి కిషన్, మోకినపల్లి సతీష్, నక్క రమేష్, కొల్లూరి సురేందర్, మోహన్, చంద్రయ్య, మీసాల సాయిలు, తదితరులున్నారు.

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలంలోని కండ్లపల్లి గ్రామంతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవంతో పాటుగా మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలను ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ దుమాల గంగారాం ఆధ్వర్యంలో నిర్వహించారు. గంగారాం మాట్లాడుతూ 30 ఏళ్లుగా అనేక సామాజిక మానవత ఉద్యమాలతో ఉద్యమ ద్రోహుల వెన్నుపోట్లను భరిస్తూ, స్వార్థపరులు కలిపంచే అడ్డంకులు ఎదుర్కొంటూ 30 ఏళ్ల సజీవగంగా నిలబడిందంటే దానికి కారణం మ మందకృష్ణమాదిగ సమర్థవంతమైన నాయకత్వమేనని పేర్కొన్నారు. కండ్లపల్లి ఎమ్మార్పీఎస్ సంఘసభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

మల్యాల : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్యాల క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవే శారు. మండల కోకన్వీనర్ ముప్పారపు రవీందర్, మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మారంపల్లి లక్ష్మన్, మారంపల్లి నారాయణ, గంగాధర్, బాబు, మునుగూరి అజయ్, చరన్, చిర్ర రామల్లయ్య, స్వామి పాల్గొన్నారు

భీమారం: భీమారం మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మార్పీఎస్ నాయకులు జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ మాదిగ, ఉపాధ్యక్షుడు మకిలి కుమార్, అధికార ప్రతినిధి నల్ల నర్సయ్య, టీఎవైఎస్ మండల అధ్యక్షుడు దీపక్, అంజయ్య, నారాయణ పాల్గొన్నారు.

గొల్లపల్లి: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు చెవులమద్ది రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించి జెండా వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. 30 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన పోరాటాలు, ఉద్యమాలు, ఆందోళనలు, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. హన్మాండ్లు, నరేష్, శ్రీనివాస్, రమేష్‌రెడ్డి, చంద్రయ్య, తిరుపతి, మహేందర్, మహేష్, గంగారాం, రాజయ్య, లింగయ్య, అంజయ్య, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి: ధర్మపురి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భవ దినోత్సవ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ధర్మపురి మండల అధ్యక్షులు చందోళి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా స్థానిక చింతామణి చెరువు సీసీ డబుల్ రోడ్డు వద్ద జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందక్రిష్ణ మాదిగ స్థాపించిన ఎమ్మార్పీఎస్ ద్వారా ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ కోసం అనేక ఉద్యమాలు చేపట్టినట్లు తెలిపారు..

టీపీసీసీ, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, మండల ఉపాధ్యక్షులు వేముల రాజేష్, కౌ న్సిలర్ జక్కు పద్మ-రవీందర్, దళిత సంఘాల రాష్ట్ర నాయకులు రాజ మల్లయ్య, సీనియర్ నాయకులు లక్ష్మణ్, పోచయ్య, సతీష్, లక్ష్మణ్, నరేష్, పులి ప్రేమిత్, ప్రశాంత్ పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్ : పట్టణంలోని అంబేడ్కర్, అరుంధతి, మాదిగ సంఘ భవనంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ జెండాను ఆవిష్కరించి వేడుకలను జరిపారు. నాయకులు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మెర్గాడ్ లక్ష్మీనారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకులు చెట్టుపల్లి లక్ష్మణ్, శనిగారపు రాజేష్, చిట్యాల ప్రభాకర్, శనిగారపు మహేష్, విజయ్, గంగరాజ్యంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

కొడిమ్యాల : మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఎమ్మాఆర్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నరేష్ జిల్లా నాయకుడు సురుగు శ్రీనుజగన్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు స్వామి, శంకర్, తిరుపతి, మల్లేశం, మొహన్, ఆనందం, అంజయ్య పాల్గొన్నారు.

నూతన చట్టాలతో బాధితులకు సత్వర న్యాయం

జగిత్యాల జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నీలిమ


సమావేశంలో జ్యోతిప్రజ్వల చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ

మెట్‌పల్లి రూరల్, జూలై, 7 : దేశవ్యాప్తంగా జూలై ఒకటి నుంచి అమల్లోకి వచ్చిన నూతన చట్టాలతో బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నీలిమ, రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి, చైర్మన్ ఫర్ స్టేట్ ల్యాండ్ అక్విసేషన్ ట్రిబ్యునల్ అజిత్ సింహరావు అన్నారు. ఆదివారం మండలం వెల్లుల్ల గ్రామ శివారులోని విధిత్ గార్డెన్‌లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని పోలీసులు, న్యాయవాదులకు కొత్త న్యాయచట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించగా వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని ముందుగా వారు జ్యోతి ప్రజ్వాల చేసి ప్రారంభించారు. రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి, చైర్మన్ ఫర్ స్టేట్ ల్యాండ్ అక్విసేషన్ ట్రిబ్యునల్ అజిత్ సింహరావుకు జిల్లా జడ్జి నీలిమ జ్ఞాపకి అందజేసి సత్కరించగా బార్ అసోషియేషన్ నాయకులు శాలువలతో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ధనిక పేద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని నూతన న్యాయ చట్టాలను తీసుకువచ్చారని, వాటిని పోలీసులు, న్యాయవాదులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం అజిత్‌సింహరావు మాట్లాడుతూ బాధితుడు ఇకపై నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండా ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు, మూడు రోజుల్లోగా సంబంధిత పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు. అరెస్ట్ అయిన బాధితుడు విషయాన్ని తనకు సంబంధించిన వ్యక్తులకు పరిస్థితి తెలియజేసే వీలుంటుంది. బాధితులతో పాటు నింధితులకు కూడా ఎఫ్ఐఆర్ కాపీ నకలును ఉచితంగా అందిస్తామన్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల్లో దర్యాప్తు రెండు నెలలల్లోనే పూర్తి కావాలి, వారికి ఉచితంగా వైద్య చికిత్స అందించాల్సి ఉంటుందన్నారు. 14 ఏళ్లలోపు బాలికలపై అత్యాచారానికి పాల్పడిన వారికి, గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన వారికి ముందస్తు బెయిలు రద్దు చేయడం జరిగిందన్నారు. చిన్నారులతో పని చేయిస్తే గతంలో కనీసం 3 ఏళ్ల జైలు శిక్ష విధించేవారు, కానీ కొత్త చట్టాలతో పదేళ్ల వరకు జైలు శిక్ష, ఫైన్ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు, సీఐ నిరంజన్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, వడ్డేపల్లి శ్రీనివాస్, అలాల శంకర్, మగ్గిడి వెంకటనర్సయ్య, ఎలుముల రాంబాబు, కంతి మోహన్‌రెడ్డి, జిల్లా వెంకటేశ్వర్లు, నేరెళ్ల శ్రీధర్, జిల్లా వెంకటేశ్వర్లు, న్యాయవాదులు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సరీల్లో పంపిణీకి మొక్కలు సిద్ధం

కొడిమ్యాల, జూలై 7 : రాష్ట్ర ప్రభుత్వం వనమహోత్సవ కార్యక్రమానికి నర్సరీలలో పలు రకాల మొక్కలను పంపిణీ చేసేందుకు సిద్ధం చేసింది. గ్రామ పంచాయతీకి 10 వేల మొక్కల చొప్పున మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు 2లక్షల 40 వేల మొక్కలను సంబంధిత అధికారులు సిద్ధం చేశారు. పండ్ల మొక్కలైన అల్లనేరెడు, జామ, నిమ్మ, బొప్పాయి, మేడి, కరివేపాకు, రణ పాల, టికోమా మొక్కలను, అంతే కాకుండ పూల మొక్కలైన గులాబీ, మల్లె, మందారం, మొక్కలను సిద్ధం చేశారు. అంతే కాకుండా రోడ్డుసైడ్ నాటడానికి కానుగ, చింత, రావి, మట్టి, వేప, తదితర మొక్కలను సిద్ధం చేశారు.

దుమాలలో వైద్య శిబిరం

ఎల్లారెడ్డిపేట, జూలై 7: ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలో విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో ఆదివారం వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. గ్రామంలో పంచాయతీ సిబ్బందితో కలిసి పారిశుధ్య చర్యలు చేపట్టారు. వైద్యాధికారులు స్రవంతి, చిరంజీవి ఆధ్వర్యంలోని వైద్య సిబ్బంది స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 108 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి పరీక్షలు జరిపి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూ జ్వర పీడితులను గుర్తించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విష జ్వరాలపై అవగాహన కల్పించారు. ప్రజలు భయాందోళన చెందకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చేరి డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు.

ఐఎంఏ జోనల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ



జోనల్ మీట్‌కు సంబంధించిన కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ

కోరుట్ల, జూలై 7 : పట్టణంలోని ముక్క కన్వేన్షన్ హల్‌లో ఆదివారం జరిగిన ఐఎంఏ జోనల్ 2 మీట్‌కు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ హజరు అయ్యారు. ఐఎంఏ రాష్ట్ర జోనల్ 2 మీటింగ్ తెలంగాణ ఐఎంఏ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, డాక్టర్ సంజయ్ కుమారు మాట్లాడారు. సమాజంలో వైద్య వృత్తి గొప్పదని సామాజిక సేవ కార్యక్రమాలతో ప్రజలకు ఆరోగ్య విషయాలలో అవగాహనలు కల్పించాలని అన్నారు. వైద్యులు ఎదుర్కొంటున్న సమ్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఐఎంఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సభ్యులు చర్చించి తీర్మాణం చేసుకున్నారు. సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణలను ఐఎంఏ సభ్యులు సన్మానిం చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ సభ్యులు కాలి ప్రసాద్, బీఎస్‌రావు, అనూఫ్‌రావు, రాజేష్, రవికిరణ్, గంగాప్రసాద్, మనోజ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

శిథిలావస్థలో కథలాపూర్ ఠాణా

● భయంగా విధుల నిర్వర్తిస్తున్న సిబ్బంది ● పెచ్చులూడి కంప్యూటర్లు ధ్వంసం ● కొత్త భవనం మంజూరుపై ఆశలు


పెచ్చులూడి ప్రమాదకరంగా ఉన్న పోలీస్ స్టేషన్

కథలాపూర్, జూలై 7 : మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన కథలాపూర్ పోలీస్ స్టేషన్ శిథిలావస్థకు చేరుకుంది. తరచూ సీలింగ్ పెచ్చులూడు తుండ డంతో సిబ్బంది భయం భయంగా విధులు నిర్వర్తించాల్సి వస్తోంది. ఫిర్యాదులు ఇచ్చేందుకు వచ్చే బాధితులు కూడా ఠాణాకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. వర్షాకాలంలో ఊరుస్తున్న నేపథ్యంలో విధుల నిర్వాహణ కష్టంగా మారిందని సిబ్బంది వాపోతున్నారు.

● పెచ్చులూడి కూలుతున్న పైనం

ఏళ్ల కిందట నిర్మించిన ఠాణా గోడలకు నెర్రెలు ఏర్పడి ఏ క్షణాన కూలు తుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆందోళన వెలిబుచ్చుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న కారణంగా గోడలు తడిచి పగుళ్లు చూపాయి. దీంతో సిబ్బంది క్షణ క్షణం భయాందోళన చెందాల్సి వస్తోంది. ఈ మధ్య కాలంలో కంప్యూటర్‌పై సిబ్బంది పనిలో నిమగ్నమై ఉండగా ఒక్కసారిగా పెచ్చులు ఊడి పడి కంప్యూటర్లు ధ్వంసమైనట్టు సిబ్బంది పేర్కొంటున్నారు. రిసిప్షన్ గదితో పాటు ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్ల కూర్చుండే గది పూర్తిగా పగుళ్ల చూపి ఊరు స్తుంది. తమ గదుల్లో విధులు నిర్వర్తించడానికి వెనకా ముందు ఆలోచించాల్సిన దుస్థితి దాపురించింది. ఎస్సై గది కూడా పెచ్చులూడుతున్నాయి. ఠాణా పూర్తిగా శిథిలం కావడంతో కొత్త భవనం నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

● ఉన్నతాధికారులకు నివేదిస్తా



జి. నవీన్, ఎస్సై

పోలీస్ స్టేషన్ నిర్మించి ఏళ్ళు గడుస్తున్నందు వల్ల దాదాపు శిథిలావస్థలో ఉంది. ఏ క్షణాన పెచ్చులూడి పడతాయో తెలియని పరిస్థితి ఉంది. సిబ్బందికి విధుల నిర్వాహణ కొంత మేర ఇబ్బంది గానే ఉంది. తాత్కాలిక మరమ్మతులు చేయిస్తున్నప్పటికీ ఫలితం కనిపించడం లేదు. ఠాణాకు వచ్చీ వెళ్లే వారి కోసం మరుగుదొడ్లు నిర్మించే ఏర్పాట్లు చేస్తున్నాం. నూతన భవనం మంజూరు చేయాలని ఉన్నతాధికారులకు నివేదిస్తాను.

కార్యవర్గం ఏర్పాటు

మల్యాల, జూలై 7: మండలంలోని ముత్యంపేట (పల్లెమీది)లో పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాలే కుమార్, ఉపాధ్యక్షుడిగా చెట్‌పల్లి అశోక్, కార్యదర్శిగా బాలే రాజే శం, సహయ కార్యదర్శిగా బాలే బాల్‌రాజ్, కోశాధికారిగా మ్యాన రమేష్‌లను ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా సుదీర్ఘ కాలంగా ఇప్పటి వరకు పని చేసిన ముల్క మల్లయ్యను సంఘ సభ్యులు ఈ సందర్భంగా సన్మానించారు.

రాష్ట్ర మంత్రిని కలిసిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, జూలై 7 : రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్కను ఆదివారం జువ్వాడి కృష్ణారావు కలిసాడు. హైదరాబాదులోని మంత్రిని తన ఇంటి వద్ద మర్యాద పూర్వకంగా కలిసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితో పాటు కావలసిన అభివృద్ధి పనుల వివరాలను మంత్రికి వివరించినట్లు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలో పర్యటనకు రావాలని మంత్రిని కోరినట్లు జువ్వాడి కృష్ణారావు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత

రాయికల్, జూలై 7: మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన తుమ్మనవేణి రాజ్ కుమార్ ఎముక మజ్జ మార్పిడి, హెమటో అంకాలజీకి చికిత్స నిమిత్తం శ్రీకృష్ణ యాదవ, యూత్ సంఘం సభ్యులు ఆదివారం రూ. 50 వేల ఆర్థిక సహాయం అందించారు. ఇతని చికిత్సకు దాదాపు రూ.20 లక్షలు అవసరం ఉందని వైద్యులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాజ్‌కుమార్‌కు దాతలు సహకరించాలని కోరారు.

విస్తృతంగా వాహన తనిఖీలు

జగిత్యాల, జూలై 7 (ఆంధ్రజ్యోతి):పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేశారు. పట్టణంలోని కొత్త బస్టాండు, పాత బస్టాండు, తహసీల్ చౌరస్తా తదితర ప్రాంతాల్లో వాహనాలను సోదా చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న పలువురికి అపరాద రుసుమును విధించారు. మరికొందరికి కౌన్సిలింగ్ చేసి పంపించేశారు. సుమారు 25 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల సీఐ వేణుగోపాల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం కార్యవర్గం

భీమారం, జూలై 7: భీమారం మండల ముదిరాజ్ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గాజే రాజన్న, ఉపాధ్యక్షులుగా మందుల నరేష్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ పల్లి అర్జున్, ముదిరాజ్ సంఘం సభ్యులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీకి సన్మానం

భీమారం, జూలై 7: పదవీ కాలం పూర్తయిన భీమారం, కమ్మరిపేట గ్రామాల మాజీ ఎంపీటీసీ సభ్యుడు పల్లి అర్జున్‌కు భీమారం యువకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువకులు చెక్కపెల్లి రఘు, చెక్కపెల్లి సంజీవ్, బక్కూరి నరేష్, శంకర్ గౌడ్, రాకేష్, రాజబోస్, సురేందర్, అనిల్, గణేష్, వినయ్, శేఖర్ గౌడ్, కర్ణేష్, మల్లయ్య గౌడ్, కొత్తపెల్లి రాకేష్, వంశీ పాల్గొన్నారు.

నాగారం చెరువు కాలువ పరిశీలన

రుద్రంగి, జూలై 7 : రుద్రంగి మండల కేంద్రం శివారులోని నాగరం చెరువుకు వెళ్లే ఎల్లంపల్లి కాలువను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కూమార్ ఝా ఆదివారం పరిశీలించారు. కాలువపైన బ్రిడ్జిల నిర్మాణం లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతు న్నారు. కాలువపైన ఐదు బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని రైతులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కూమార్ ఝాను కోరారు. స్పందించిన వారు వెంటనే రైతులతో కలిసి సూమారు మూడు కిలో మీటర్లు బైక్‌లపైన ప్ర యాణం చేసి బ్రిడ్జిలు నిర్మించే ప్రాంతలను పరిశీలిం చారు. వానాకాలం తరువాత బ్రిడ్జిల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో నటరాజ్, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, ప్యాక్స్ డైరెక్టర్ కెసిరెడ్డి నర్సారెడ్డి, చెలుకల తిరుపతి, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, గండి నారాయణ, మాడిశెట్టి అభిలాష్, పల్లి గంగాధర్, ఇప్ప మహేష్, తర్రె లింగం, ద్యావల రవి, స్వర్గం పరంధామ్, సూర యాదయ్య, పోగుల మహేష్, పూదరి మహిపాల్, ఎర్రం అరవింద్, దసారి గంగారాజం, దయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.